


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 57 | శనివారం 6, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


# ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి: విశాఖ ఆక్వా సదస్సులో చంద్రబాబు

- బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వెల్లడి
- అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
- భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
- 'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు

విశాఖపట్నం జూన్ 5 : భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగ అభివృద్ధికి తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. భారతదేశ సముద్ర ఆహార ఉత్పత్తిలో, ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు గణాంకాలతో వివరించారు. "దేశ మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతం, రొయ్యల ఉత్పత్తిలో ఏకంగా 66 శాతం మనదే. దేశ సముద్ర ఆహార ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో 38 శాతం, అంటే సుమారు రూ.28,000 కోట్లకు పైగా ఏపీ నుంచే సమకూరుతోంది. ప్రపంచ సీ-ఫుడ్ వ్యాపారంలో భారత్ వాటా కేవలం 5 శాతమే ఉంది. దీన్ని పెంచడానికి అపార అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితే, దేశ ఎగుమతులు కూడా వృద్ధి చెందుతాయి" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆక్వా రంగం సమగ్రాభివృద్ధికి ఒక బృహత్ ప్రణాళికను చంద్రబాబు ప్రకటించారు. అమరావతి, భీమవరం, కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం, నెల్లూరు ప్రాంతాలను కలుపుతూ ఒక 'ఆక్వా కారిడార్' అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. "ఈ కారిడార్‌లో పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, ఆధునిక టెక్నాలజీతో కూడిన ఒక సమగ్ర ఎకో సిస్టం ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ వ్యయంతో అత్యధిక ఉత్పత్తి సాధించడమే మా లక్ష్యం. 'పాండ్ టు పోర్టు, ఫార్మర్ టు గ్లోబల్ కన్స్యూమర్' అనే విధానంతో ముందుకు సాగుతాం" అని తెలిపారు. 'ఆంధ్రా రొయ్య... ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. కేంద్ర మత్స్య శాఖ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు 15 రోజుల్లోగా అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని ప్రకటించారు. కాకినాడ పోర్టు ఆధునికీకరణకు కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. మెగా సీ-ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. "21వ శతాబ్దం నరేంద్ర మోదీదే. సరైన సమయంలో దేశానికి దొరికిన సరైన నేత ఆయన. భవిష్యత్తులో భారత దేశాన్ని అగ్రస్థానంలో నిలపడానికి ప్రధాని మోదీ అద్భుతంగా కృషి చేస్తున్నారు. ఆయనను మరింత బలపర్చాల్సిన అవసరం ఉంది'' అని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశానికి తాను సైకిల్‌పై వచ్చానని, సైక్లింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని సూచించారు. ఆక్వా ఉత్పత్తుల్లో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుందని, ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన



పిలుపునిచ్చారు.

# జనసేన రాజ్యసభ అభ్యర్థిని ఖరారు చేసిన పవన్ కళ్యాణ్?

- ఏపీలో నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
టీడీపీ 3 స్థానాలు, జనసేన ఒక స్థానంలో పోటీ

పిఠాపురం జూన్ 5 : ఏపీలో ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్డీయే కూటమి సీట్ల పంపకాలు పూర్తయ్యాయి. టీడీపీ 3, జనసేన ఒక స్థానంలో పోటీ చేయబోతున్నాయి. ఈ మేరకు కూటమి పెద్దలు నిర్ణయాన్ని ప్రకటించారు. ఇక జనసేన కోటాకు దక్కిన ఆ ఒక్క రాజ్యసభ స్థానం నుంచి పార్లమెంట్‌కు వెళ్లే అభ్యర్థిని ఆ పార్టీ దాదాపు ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరును జనసేన అధినేత పవన్ కల్యాణ్ దాదాపు ఖరారు చేశారని, ఈ సాయంత్రమే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.

**ఎవరీ లింగమనేని రమేశ్?**

ఈయన ఏపీలో సుపరిచితులైన బిజినెస్ మ్యాన్. ప్రసిద్ధ 'లింగమనేని ఎస్టేట్స్', 'ఎల్ఈపీఎల్ గ్రూప్' సంస్థలకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. విమానయాన రంగంలోకి కూడా ప్రవేశించి, ప్రాంతీయ విమానయాన సంస్థ



'ఎయిర్ కోస్టా'ను స్థాపించారు. గతంలో ఈయన టీడీపీ అధినేత చంద్రబాబుకి అత్యంత సన్నిహితుడిగా ఉండేవారు. అయితే, చాలా కాలంగా పవన్ ఈయన పేరును రాజ్యసభ స్థానానికి పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కూటమి సీట్ల సర్దుబాటు ముగియడం, జనసేన అభ్యర్థిగా లింగమనేని పేరు దాదాపు ఖరారు కావడంతో ఏపీ రాజ్యసభ ఎన్నికల రాజకీయం మరింత ఆసక్తికరంగా మారింది.

# ఎండను లెక్కచేయకుండా.. విశాఖ రోడ్లపై సీఎం చంద్రబాబు సైకిల్ సవారీ

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ తొక్కిన సీఎం చంద్రబాబు
- విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సాగిన ర్యాలీ
- 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల్లో పూర్తి చేసిన ముఖ్యమంత్రి
- సీఎంతో పాటు పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు

విశాఖపట్నం జూన్ 5 :ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో సైకిల్ సవారీ చేశారు. నగరంలోని ఆంధ్ర యూనివర్సిటీ (ఏయూ) గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ హోటల్ వరకు జరిగిన ఈ ర్యాలీలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో పూర్తి చేశారు. ఈ సైకిల్ యాత్ర ఏయూ గ్రౌండ్స్‌లో ప్రారంభమై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్ హోటల్ వద్ద ముగిసింది. ర్యాలీ సమయంలో ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ, చంద్రబాబు ఏమాత్రం అలసట లేకుండా సైకిల్ తొక్కుతూ ముందుకు సాగారు.



దారిపొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ తొక్కారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించారు.

# మంత్రి నారా లోకేశ్ చొరవ.. నేడు మంగళగిరిలో మెగా జాబ్ మేళా

- నేడు వీజే జూనియర్ కాలేజీలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు జాబ్ మేళా 950కి పైగా ఉద్యోగాలకు ఇంటర్వ్యూల నిర్వహణ
- ఎంపికైన వారికి రూ.15 వేల నుంచి రూ.40 వేల వరకు వేతనం

మంగళగిరి జూన్ 5 : మంగళగిరి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ చొరవతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. మంగళగిరి పట్టణంలోని వీజే జూనియర్ కాలేజీలో నేడు (జూన్ 5) ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ జాబ్ మేళా సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా మొత్తం 950కి పైగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, పీజీ వంటి విద్యార్హతలు కలిగిన 18 నుంచి 40 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావొచ్చు. ఎంపికైన వారికి వారి అర్హతలను బట్టి నెలకు రూ.15 వేల నుంచి రూ.40 వేల వరకు వేతనం లభిస్తుందని వివరించారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, పాన్‌పోర్ట్ సైజు ఫొటోలను వెంట తీసుకురావాలని సూచించారు. మంగళగిరి నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 8074597926, 7780588993 నంబర్లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలియజేశారు.

# ఏపీకి పెట్టుబడులే లక్ష్యం: రష్యా వేదికగా లోకేష్ ప్రసంగం

- రష్యాలో జరిగిన అంతర్జాతీయ ఆర్థిక ఫోరంలో మంత్రి లోకేశ్ ప్రసంగం
-పెట్టుబడిదారులుగా కాకుండా భాగస్వాములుగా ఏపీకి రావాలని ఆహ్వానం
- 2047 నాటికి ఏపీని 2.5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్న లోకేశ్
2030 నాటికి 100 బిలియన్ డాలర్ల భారత్-- రష్యా ద్వైపాక్షిక వాణిజ్యమే లక్ష్యం
ఏపీలో స్పేస్, ఏరోస్పేస్, సెమీకండక్టర్ల రంగాల్లో పెట్టుబడులపై దృష్టి



రష్యా జూన్ 5 : రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఆర్థిక ఫోరం (స్పా×జుఫ్) వేదికగా ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రసంగించారు. కేవలం పెట్టుబడిదారులుగానే కాకుండా, రాష్ట్ర అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వాములుగా పాలుపంచుకోవాలని రష్యా పారిశ్రామికవేత్తలను, దిగ్గజ సంస్థలను ఆయన సాదరంగా ఆహ్వానించారు. భారత్-రష్యాల మధ్య బంధం కేవలం వ్యాపార ఒప్పందాలకే పరిమితం కాదని, అది ఒక దృఢమైన అనుబంధమని లోకేష్ పేర్కొన్నారు. భిలాయ్ స్టీల్ ప్లాంట్ నుంచి గగన్‌యాన్ ప్రాజెక్టు వరకు అనేక కీలక సందర్భాల్లో రష్యా భారత్‌కు అండగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నిర్దేశించుకున్న 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని చేరుకోవడంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, 2047 నాటికి రాష్ట్ర జీడీపీని 2.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని వివరించారు. వెయ్యి కిలోమీటర్ల మేర విస్తరించిన సుదీర్ఘ తీరప్రాంతం, ఆరు ప్రధాన ఓడరేవులు, పటిష్ఠమైన మౌలిక సదుపాయాలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా వంటి అంశాలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఎంతో అనువైనవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. అంతరిక్ష రంగంలో ఇరు దేశాల మధ్య సహకారం నూతన శిఖరాలకు చేరుతోందని, భారత దేశపు ఏకైక స్పేస్‌పోర్ట్ శ్రీహరికోట ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని లోకేష్ గుర్తుచేశారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 'స్పేస్ సిటీల'లో పెట్టుబడులు పెట్టాలని 'రోస్‌కోస్మోస్' వంటి ప్రతిష్టాత్మక సంస్థలను ఆహ్వానించారు. ఏరోస్పేస్, సెమీకండక్టర్లు, ఇంధన రంగాల్లో రష్యన్ సంస్థలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, ఉమ్మడిగా ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత -- ముక్క వరలక్ష్మి, ఎంపీడీవో జయశ్రీ



పుల్లంపేట ప్రజాసీమ న్యూస్,ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలోని కొత్తపేట -- శ్రీరాములపేట వద్ద ఉన్న బీసీ కమ్యూనిటీ వసతి గృహ ప్రాంగణంలో శుక్రవారం నాడు ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూడ చైర్మన్ రూపానంద రెడ్డి సతీమణి ముక్క వరలక్ష్మి, మండల అభివృద్ధి అధికారి జయశ్రీ ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడితేనే మానవాళి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత జీవన విధానాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మొక్కలు భూమిపై జీవ వైవిధ్యాన్ని కాపాడటంతో పాటు స్వచ్ఛమైన గాలిని అందించి పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ప్రకృతితో మమేకమై జీవించడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటా కనీసం ఒక మొక్కను పెంచే అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, కృష్ణమ నాయుడు, ఆదినారాయణ రెడ్డి, మల్లు రాజారెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, పసుపులేటి సుబ్బయ్య, బీసీ వసతి గృహ సిబ్బంది తిరుపాల్ రెడ్డి, అలాగే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ముఖ్య పాత్ర పోషిస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ (చీ=జు+తూ) సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఏపీవో శ్రీనివాస్, జేఈ రమేష్, సిబ్బంది సునీల్, శ్రీనివాసులు తదితరులు విశేషంగా కృషి చేశారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

# సైకిల్ తొక్కితే ఆరోగ్యం- సైకిల్ కు ఓటు వేస్తే సంక్షేమం

## -సైకిల్ ప్రయాణం సురక్షితం -టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి









సిద్ధవటం( ప్రజా సీమ )ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కడప చెన్నై జాతీయ రహదారిపై శుక్రవారం టిడిపి నేతలు సైకిళ్లపై ప్రయాణించారు మండలంలోని మాధవరం, 1 గ్రామం, లోని జాతీయ రహదారిపై శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి మాట్లాడుతూ సైకిల్ తొక్కితే ఆరోగ్యం సైకిల్ కు ఓటు వేస్తే సంక్షేమం , ఇంధన పొదుపు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సూచనల మేరకు ఇంధన పొదుపు కోసం ప్రపంచ పర్యావరణ దినోత్సవం దృష్టిలో పెట్టుకొని సైకిల్ ర్యాలీ నిర్వహించామని దూర దృష్టి పెట్టుకొని ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకున్నా కూడా అది ప్రజలకు మేలు తిరుగుతుందని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో గ్రామాల్లో ఎటువంటి కక్షలు లేవని ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదని మా ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలలో అభివృద్ధి, జరుగుతుందని అన్నారు రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ ఇంధన పొదుపు సాధనకై రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకొని సైకిల్ ర్యాలీ నిర్వహించిన వల్ల పలు ఆరోగ్య సమస్యలు తొలగిపోయి ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామాన కాలుష్యాన్ని నివారించుటకు ఇంధన పొదుపు కొరకై ప్రతి ఒక్కరు వివిధ మార్గాలకు సైకిల్ పై వెళ్లేందుకు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామనాయుడు దశరథ నాయుడు నిత్య పూజ కోన ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వీరణాల రామచంద్రయ్య మాధవరం, యూనిట్ ఇన్చార్జి, హరి ప్రసాద్, రామకృష్ణ, మురళి, తదితర మైనార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దాం

## - సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలి

## - టిడిపి సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ పిలుపు




మదనపల్లె (ప్రజా సీమ) : దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అమలవుతున్నాయని టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నిమ్మలపల్లి మండలంలోని క్లస్టర్ ఇన్చార్జి సమావేశం శుక్రవారం మదనపల్లిలోని ఆర్.జె వెంకటేష్ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపొందాలంటే గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల విషయాల్లో గ్రామ కమిటీ సభ్యులు చొరవ చూపి ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అర్హులైన వారికి ప్రతి పథకం అందేవిధంగా పనిచేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ సందర్భంగా బండ్లపై గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ తమ గ్రామ సమస్యలను ఆర్.జె వెంకటేష్ దృష్టికి తీసుకు రాగా,వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించారు.రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో పార్టీ బోలోపేతంపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బండ్లపై గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరమణ,రాచవేటివారి పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున,తెలుగు యువత నిమ్మనపల్లి మండలం అధ్యక్షులు శివకృష్ణ,ఉపాధ్యక్షులు వీరభద్ర,గోపాల్, చంద్రయ్య, లక్ష్మన్న,బాబు,జనార్ధన్ రెడ్డి,రవి,రెడ్డెప్ప,చిన్న రెడ్డప్ప,హరి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో ఘనంగా ప్రారంభమైన మూడవ అంతర్జాతీయ సదస్సు

## - ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రోషన్ కె.శ్రీవాస్తవ్




మదనపల్లె (ప్రజా సీమ) : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో (ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కాంటెంపరరీ ఇష్యూస్ ఇన్ సైన్స్,ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ,ఐసీసీఐసెట్ 2కె26) 3వ అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ఘనంగా ప్రారంభమైనది.ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రోషన్ కె.శ్రీవాస్తవ్ (ఐఐటీ తిరుపతి నవవిష్కర్ ఐ-హబ్ ఫౌండేషన్) హాజరై శాస్త్ర సాంకేతిక రంగాలలో జరుగుతున్న ఆధునిక పరిశోధనలు,ఆవిష్కరణలు మరియు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.పరిశోధన ద్వారా సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సులు అధ్యాపకులు,పరిశోధకులు మరియు విద్యార్థులకు తమ పరిశోధన ఫలితాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తాయన్నారు.నూతన ఆవిష్కరణలకు ఇటువంటి సదస్సులు దోహదపడతాయని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక రంగాలలో వేగంగా జరుగుతున్న మార్పులను అందిపుచ్చుకోవడానికి పరిశోధనా దృక్పథం ఎంతో అవసరమన్నారు.విద్యార్థులు పరిశోధన పట్ల ఆసక్తి పెంపొందించుకుని నాణ్యమైన ఆవిష్కరణలకు కృషి చేయాలని సూచించారు.సదస్సు కన్వీనర్ డాక్టర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ దేశ విదేశాలకు చెందిన పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను ఈ సదస్సులో సమర్పించారని తెలిపారు.మొత్తం 100 పరిశోధనా పత్రాలు అందగా,నిపుణుల సమీక్ష అనంతరం 87 పత్రాలు ఎంపిక చేయబడి,అంతర్జాతీయ జర్నల్స్ అయిన ఇజస్టెమ్స్ మరియు ఐ.జె.ఎస్.టీలలో ప్రచురణకు ఆమోదించబడ్డాయన్నారు.ఈ సదస్సుకు ఏబీవీ - ఐఐటీఎం గ్వాలియర్,ఐఐఐటి గౌహతి, జేఎన్టియుఎ అనంతపురం,విజ్ఞాన్ యూనివర్సిటీ నల్గొండ,ఎస్ఆర్ఐటి ప్రొద్దుటూరు తదితర ప్రముఖ విద్యాసంస్థల నుండి పరిశోధనా పత్రాలు అందడం విశేషమన్నారు.వివిధ సాంకేతిక రంగాలకు సంబంధించిన పరిశోధనలు,ఆవిష్కరణలు మరియు నూతన ఆలోచనలపై జరిగిన చర్చలు పరిశోధకులకు కొత్త దిశానిర్దేశం చేశాయని తెలిపారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ముఖ్య అతిథి డాక్టర్ రోషన్ కె.శ్రీవాస్తవ్ మరియు కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని,మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్ రెడ్డి మరియు ప్రెసిడెంట్ ఎం.నాగమల్లా రెడ్డి సదస్సు విజయవంతంగా నిర్వహించిన రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ సభ్యులను అభినందించారు.దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల నుండి పరిశోధనా పత్రాలు అందడం కళాశాల ప్రతిష్టను మరింత పెంచిందని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి అంతర్జాతీయ సదస్సులను నిర్వహించి పరిశోధన మరియు ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగాధిపతులు (హెచ్.ఓ.డిలు),అధ్యాపకులు,పరిశోధకులు,వివిధ కళాశాలల నుండి వచ్చిన ప్రతినిధులు మరియు విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

# చిట్వేల్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




చిట్వేల్(ప్రజా సీమ)తిరుపతి జిల్లా,చిట్వేలి పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎన్సిసి ట్రూప్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఎన్‌సీసీ అధికారి పసుపుల రాజశేఖర్ ,ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు చెట్లను నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు.ఎన్‌సీసీ అధికారి పసుపుల రాజశేఖర్ ,మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క థీమ్ “ప్రకృతి స్ఫూర్తితో ,వాతావరణం కోసం, మన భవిష్యత్తు కోసం” అనే అంశంపై అవగాహన కల్పించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రకృతిని కాపాడటానికి ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్లు, గైడ్స్ విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందల హరినాథ్, సి అర్ పి చంద్ర, కిరణ్ కుమార్ రాజు, వెంకట్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మీ భద్రత -- మా బాధ్యత”

## - మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై పోలీసుల సూచనలు



పుల్లంపేట (ప్రజా సీమ) తిరుపతి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు “మీ భద్రత -- మా బాధ్యత” అనే నినాదంతో పుల్లంపేట మండలం అప్పరాజుపేట గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పుల్లంపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది మండల అధికారులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో అప్పరాజుపేటతో పాటు పరిసర గ్రామాలకు చెందిన సుమారు 150 మంది మహిళలు పాల్గొన్నారు.కార్యక్రమానికి రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్సై చిన్నరెడ్డప్ప, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ అశ్విన్ చంద్ర, ఐసిడిఎస్ సిబ్బంది .వెలుగు శాఖ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలు, చైన్ స్నాచింగ్, సైబర్ మోసాలు, కుటుంబ వివాదాలు, దాంపత్య సమస్యల కారణంగా ఏర్పడుతున్న ఇబ్బందులపై అవగాహన కల్పించారు. కుటుంబ విలువలను కాపాడుకుంటూ పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే పిల్లలకు మంచి విద్య, మంచి అలవాట్లు నేర్పించడం ద్వారా వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు కాల్ చేసి పోలీసు సహాయం పొందాలని సూచించారు. మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న “శక్తి” యాప్ వినియోగం, దాని ద్వారా పొందగల సేవల గురించి వివరించారు.మహిళల భద్రత, సాధికారత కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు మరియు పోలీస్ శాఖ వారి సిబ్బంది ఎస్ బి రాజేష్. ప్రసాద్. రాజు .ఈశ్వర్. త్రివేణి తదితరులు పాల్గొన్నారు

# సైకిల్ పై అభివృద్ధి పనులు రయ్ రయ్

## -జల వనరుల సంరక్షణయే లక్ష్యం

## - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





టి.సుండుపల్లె(ప్రజా సీమ) అభివృద్ధి పనులను చేపట్టేందుకు తమ తెలుగుదేశం పార్టీ గుర్తు అయిన సైకిల్ పై రై రై మంటూ రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అభివృద్ధి కార్యక్రమా లలో పాల్గొన్నారు.జల వనరుల సంరక్షణ,అభివృద్ధి నీటి వనరుల సామర్థ్య వినియోగం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన “జలధార - జల హారతి” కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు సుండుపల్లె మండలం,మడితాడు గ్రామపంచాయతీ,కృష్ణారెడ్డి చెరువు నందు 8,00,000 రూపాయల వ్యయంతో తూము,కాలువలు పూడికతీత,జలధార పనులను చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను సంరక్షించడం,భూగర్భ జలాల స్థాయిని పెంచడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. జలధార కార్యక్రమం ద్వారా చెరువులు అభివృద్ధి చెందడంతో పాటు,రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతోపాటు భవిష్యత్తులో నీటి కొరత,సమస్య తగ్గే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా కార్మికులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవచ్చునన్నారు.సైకిల్ తొక్కితే ఆరోగ్యం - సైకిల్ కి ఓటేస్తే సంక్షేమం - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సైకిల్ తొక్కితే ఆరోగ్యంగా ఉంటారని అదే సైకిల్ కి ఓటేస్తే సంక్షేమం కూడా అందిస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు సుండుపల్లె మండలం,మడితాడు నందు పర్యటిస్తూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చమర్తి సైకిల్ తొక్కుకుంటూ ఉత్సాహంగా స్థానిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీ.ఈ. మరియు ఏఈ. నారాయణరెడ్డి,ఎంపీడీవో సుధాకర్ రెడ్డి,ఏపీవో మాలిక్ భాష,కృష్ణారెడ్డి చెరువు సంఘం అధ్యక్షులు ఆనంద రెడ్డి,సింగల్ విండో చైర్మన్ బల్లాల రమణ,సీనియర్ నాయకులు శివరాం నాయుడు,అమర్నాథ్ రెడ్డి,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రమౌళి,వెంకటేశ్వర్లు నాయుడు,క్లస్టర్ -10 ఇంచార్జ్ ఎల్వి రమణ,సీనియర్ నాయకులు శివకుమార్ నాయుడు,బీసీ సెల్ అధ్యక్షులు సురేష్, రాయవరం రఫిక్,రాయవరం మాజీ సర్పంచ్ మహమ్మద్ షరీఫ్,మాజీ ఉపసర్పంచ్ ఆకుల శివకుమార్, ఇస్మాయిల్,కాంట్రాక్టర్ రమణ, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాదర్బారులో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

## -నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించేది లేదు

## -తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

## -అధికారుల సమస్యలపై వేగంగా స్పందించాలి





రాజంపేట(ప్రజా సీమ) ప్రజా సమస్యలపై అధికారులు వేగంగా స్పందించాలని, నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించేది లేదని, కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ప్రజల సంక్షేమం,నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని చమర్తి పేర్కొన్నారు.అంతకుముందు నిర్వహించిన ప్రజాదర్బార్ నందు ప్రజలనుంచి అర్జీలను స్వీకరించి వారి సంబంధిత సమస్యలను చమర్తి దృష్టికి తీసుకురాగా ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ,సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జగన్ మోహన్ రాజు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పచ్చదనాన్ని పెంచండి

## -పోలీస్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి





సిద్ధవటం (ప్రజా సీమ) పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంపకం చేపట్టాలని 11 వ పోలీస్ పటాలయం కమాండెంట్ ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని భాకరాపేట గ్రామ సమీపాన ఉన్న 11వ ఏపీఎస్పీ పోలీస్ పటాలయంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా కమాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన తెలిపారు కాలుష్యాన్ని నివారణ కొరకై మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని తెలిపారు సిద్ధవటం అటవీ క్షేత్ర అధికారి కళావతి మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలో వర్షాలు పడ్డాక విత్తన బంది కార్యక్రమాలు మొదలుపెట్టి అటవీ ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధ ఔషధ మొక్కలు కలిగిన విత్తనాలు మెత్తటి భాగంలో చల్లుతామని కొండ ప్రాంతాలు పచ్చదనంతో ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ కమాండెడ్ ఆనంద్ రెడ్డి ఫారెస్ట్ రేంజర్ కళావతి అసిస్టెంట్ కమాండెడ్, రాజశేఖర్, వెంకటప్ప, డిప్యూటీ రేంజర్, ముక్తార్ భాష, బెటాలియన్ , పోలీసులు,ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - ఏపీ పర్యావరణ యువశక్తి రాష్ట్ర ప్రముఖ్ శివాజీ వెల్లడి





మదనపల్లె (ప్రజా సీమ) : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మదనపల్లి,అంగళ్లులో పర్యావరణ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ పర్యావరణ యువశక్తి రాష్ట్ర ప్రముఖ్ శివాజీ హాజరయ్యారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు పాఠశాలలో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించడం ఎలా,ప్లాస్టిక్ రహిత పర్యావరణ పాఠశాలగా మార్చడం గురించి, పాఠశాలలో ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలతోఎకోబ్రిక్స్ ఎలా చేయడం,అలాగే పాడైన బ్రష్ లను ఉపయోగించి డ్రాప్ బాక్స్ తయారు చేయడం,భూమిలోకి ప్లాస్టిక్ వెళ్లకుండా యూస్ డ్రాప్ బాక్స్ లు ఉపయోగపడతాయని పిల్లల్ని మనం పాఠశాలల నుంచి పర్యావరణ పాఠశాలల కాన్సెప్ట్ ద్వారా వారిని ట్రైన్ చేసి పర్యావరణహితంగా ఎలా జీవించగలిగేది నేర్పించగలిగే విషయాలని,అలాగే పేపర్ యూస్డ్ పేపర్ డ్రాప్ బాక్స్ ఎలా చేయడం మనం ప్లాస్టిక్ రహితంగా ఎలా జీవించగలం,కార్బన్ ఫ్రీ పాఠశాలగా ఎలా మార్చడం అనే విషయాలను చక్కగా వివరించారు.అనంతరం జిల్లా పర్యావరణ ప్రముఖ్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో అనుసరించాల్సిన పద్ధతులు ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారించడం,వాటర్ హార్వెస్టింగ్,గ్రీన్ క్యాంపస్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అపస్ జిల్లా నాయకులు రమణారెడ్డి,వెంకటరమణ,ప్రభాకర్ రెడ్డి,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో తహసీల్దార్ల భారీ పోస్టింగ్స్

కడప(ప్రజా సీమ) కడప జిల్లాలో16 మంది కొత్త తహసీల్దార్ల ను వివిధ మండలాలకు నియమించారు.బద్వేల్ తహసీల్దార్గా ఎ. తిరుమల బాబు,బి.మఠం తహసీల్దార్గా కె. కార్తిక్,వేముల తహసీల్దార్గా ఎ. శివలక్ష్మి,ఎర్రగుంట్ల తహసీల్దార్గా జి. అమరేశ్వరి,చెన్నూరు తహసీల్దార్గా పి. విజయకుమారి,జమ్మలమడుగు తహసీల్దార్గా కె. వెంకట సాయినాథ్ రెడ్డి,సింహాద్రిపురం తహసీల్దార్గా బి. అనూరాధ,నందలూరు తహసీల్దార్గా ఎం. సుజాత,టి.సుండుపల్లె తహసీల్దార్గా బి. వేణుగోపాల్ ,మైలవరం తహసీల్దార్గా జె. మనోహర్ రెడ్డి,సి.కె.దిన్నె తహసీల్దార్గా బి.వి. నాగేశ్వర రెడ్డి ఎ. నాగేశ్వరరావు స్థానంలో,వేంపల్లి తహసీల్దార్గా జె. శివశంకర్ రెడ్డి ,ఖాజీపేట తహసీల్దార్గా ఎం. క్రాంతి కుమార్; ఎ.వి. రమణమ్మ స్థానంలో పోస్టింగ్...కొండాపురం తహసీల్దార్గా బి. నాగరాజు,సిద్ధవటం తహసీల్దార్గా ఆర్. విజయకుమార్,అట్లూరు తహసీల్దార్గా టి.జె. ఐజాజ్ అహ్మద్,బి కోడూరు తాసిల్దారు గా రమణమ్మ లు నియమితులయ్యారు.

# స్మార్ట్ కిచెన్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్







సిద్ధవటం( ప్రజా సీమ) :మండల కేంద్రమైన సిద్ధవటంలో నూతనంగా నిర్మాణ పనులు చేపడుతున్న స్మార్ట్ కిచెన్ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ భవనానికి చుట్టూ ప్రహరీ గోడకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు స్మార్ట్ కిచెన్ భవనం ప్రక్కన ఉన్న పాత బిల్డింగ్ పూర్తిగా తొలగింపు చేపట్టాలని ఆదేశించారు పనులు త్వరగా చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ విజయ్ కుమార్ పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గురు ప్రసాద్, ఏవో సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు మండల ఎస్ఐ హారిక ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

# జిల్లాలో యోగాంధ్ర-2026ను పటిష్టంగా నిర్వహించాలి

## - ప్రతి ఒక్కరూ యోగాను అనుసరించేలా విస్తృత కార్యక్రమాలు
## - జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆదేశం






మదనపల్లె (ప్రజా సీమ) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 07 నుంచి జూన్ 21 వరకు నిర్వహించనున్న యోగాంధ్ర-2026 కార్యక్రమాలను జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యోగాంధ్ర-2026 కార్యక్రమాల నిర్వహణపై మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,ఆర్డీవో,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా ఆయుష్ శాఖ అధికారులు,డీఎంహెచ్‌వో,డీసీహెచ్ఎస్,డీఆర్‌డీఏ,డ్వామా,జిల్లా పర్యాటక,ఐసీడీఎస్,జిల్లా విద్యాశాఖ,సర్వశిక్షా అభియాన్,జిల్లా క్రీడాశాఖ అధికారులు,తహసీల్దార్లు,ఎంపీడీవోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగా శారీరక,మానసిక,ఆధ్యాత్మిక శ్రేయస్సుకు సమగ్ర మార్గమని తెలిపారు. యోగా ద్వారాశరీరానికి బలం,సమతుల్యత పెరగడంతోపాటు మనస్సు ప్రశాంతంగా మారి ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026 నిర్వహణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం శిక్షణలు,పౌరుల నమోదు,యోగా ప్రదర్శనలు,యోగా పోటీలు,అంతర్జాతీయ యోగా దినోత్సవం ఐదు ప్రధాన కార్యక్రమాలనుచేపడుతోందన్నారు. జూన్ 6,7 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణలు నిర్వహించడంతో పాటు,జూన్ 8 నుంచి 12 వరకు యోగా శిక్షకులకు శిక్షణలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం జూన్ 9 నుంచి 17 వరకు శిక్షకుల ద్వారా పౌరులకు యోగా శిక్షణలు నిర్వహిస్తారని చెప్పారు. గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా విస్తృత స్థాయిలో పౌరుల నమోదు చేపట్టి యోగా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించనున్నట్లు వివరించారు. జూన్ 7 నుంచి 20 వరకు థీమాటిక్ యోగా,టూరిస్ట్ యోగా,టెంపుల్ యోగా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మున్సిపల్ ప్రాంతాల్లో ప్రత్యేక యోగా రోడ్లను గుర్తించి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయి పోటీలు జూన్ 7 నుంచి 9 వరకు,మండల స్థాయిలో జూన్ 10 నుంచి 12 వరకు,జిల్లా స్థాయిలో జూన్ 14 నుంచి 16 వరకు,రాష్ట్ర స్థాయిలో జూన్ 18 నుంచి 20 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతి కోర్‌కు జిల్లా నోడల్ అధికారులు,మండల స్థాయిలో నోడల్ అధికారులను నియమించి,కార్యక్రమాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యోగాంధ్ర-2026ను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్డీవో శ్రీనివాన్,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు,ఎంపీడీవోలు,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల తాసిల్దార్ గా విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

## -రెవెన్యూ సమస్యలు పరిష్కారం చేస్తా



సిద్ధవటం( ప్రజా సీమ) :మండల తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఆకుల తిరుమల బాబు బద్వేల్ కు బదిలీ కావడంతో చాగలమర్రి మండలం నుండి సిద్ధవటం మండల తాసిల్దారుగా విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని రైతు భూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రభుత్వ స్థలాలు, రెవెన్యూ పొలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు

# పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్యాధికారులకు అవగాహన

## -ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలి
## -కడప డిఎంహెచ్వో డా.నాగరాజు






కడప, జూన్ 5 (ప్రజా సీమ): ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి మొదటి రోజునే పోలియో చుక్కలు వేయాలని, అనంతరం రెండవ, మూడవ రోజుల్లో ఇంటింటి సర్వే నిర్వహించి మిగిలిన పిల్లలకు చుక్కలు వేయాలని సూచించారు. పోలియో చుక్కలు వేసిన తర్వాత పిల్లల ఎడమ చేతి చిటికెన వేలికి గుర్తు వేయడంతో పాటు ఇంటిపై కూడా ‘పీ’ లేదా ‘ఎక్స్’ గుర్తు వేయాలని తెలిపారు. కోల్డ్ చైన్ వ్యవస్థ, ఐస్ ప్యాక్స్, వ్యాక్సిన్ క్యారియర్లు, వ్యాక్సిన్ వైయల్ మానిటర్లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, ప్రతి పోలియో కేంద్రంలో వ్యాక్సినేటర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధిక ప్రమాద ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి పోలియో కేంద్రాన్ని స్థానిక ప్రముఖులతో ప్రారంభించాలని సూచించారు. జిల్లా రోగనిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, వ్యాక్సినేటర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని, ఎక్కడా పోలియో చుక్కల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి చిన్నారికి ఆధార్, అభా గుర్తింపు ఉండేలా చూడడంతో పాటు పోలియో చుక్కలు వేసిన ప్రతి చిన్నారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు మైక్ ప్రకటనలు, గోడపత్రాలు, కరపత్రాలు, సమావేశాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులు పేర్కొన్నారు. ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్ఠ నివారణ అధికారి డాక్టర్ రవిబాబు, ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి డాక్టర్ ఆరిఫ్‌తో పాటు జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## - పర్యావరణ ఆవశ్యకతను వివరించిన డైరెక్టర్ జిల్లా లలితమ్మ






మదనపల్లె (ప్రజా సీమ) : ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దమండ్యం మరియు మదనపల్లి మండలాలు,ఫోర్డ్ పనిచేస్తున్న గ్రామాలలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ మాట్లాడుతూ ఫోర్డ్ మరియు క్రై సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ అవగాహన క్యాంపెయిన్ జూన్ 5 మరియు 6 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వాతావరణ వలయంలో జరిగే మార్పులు గురించి బాలల సంఘాల సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని,బాలల సంఘాల సభ్యులలో సృజనాత్మకతను వెలికితీయుడానికి వారి పాఠశాలలు,వారి గృహాలు,పరిసరాలు పచ్చదనంతో ఉన్నటువంటి ఊహ చిత్రపటాలను చిన్నారుల ద్వారా గీయించడం,వ్యర్థ పదార్థాలతో ఉపయోగకరమైన వస్తువులు తయారు చేయడం,పరిసరాలు,పాఠశా లలు పరిశుభ్రంగా కమ్యూనిటీని భాగస్వాములు చేయడం మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా బికేపల్లిలో,పంచరత్న మున్సిపల్ ప్రైమరీ స్కూల్ మున్సిపల్ కార్మికులచే పరిశుభ్రత కార్యక్రమాలలో నిర్వహించడం జరిగింది. శివాజీ నగర్ నందు బాలల సంఘాల సభ్యులచే ఇండ్లు,పాఠశాలలో మరియు అంగన్వాడీ కేంద్రాల ప్రాంగణాలలో పచ్చదనం మరియు పరిశుభ్రత ఊహ చిత్రాలను గీయించడం జరిగింది. ముఖ్యంగా వాతావరణంలో మార్పులు నీరు,ఆహారం,గాలి కాలుష్యం,అకాల వర్షాలు,అతివృష్టి అనావృష్టి,చెట్లను నరికి వేయడం,అడవులకు నిప్పు పెట్టడం,విచక్షణ రహితంగా రసాయనాలు వినియోగం,ప్లాస్టిక్ వాడకం మొదలగునవి పర్యావరణానికి పెనుముప్పు కలుగుతుందన్నారు. అనంతరం ఐదవ వార్డ్ ఇన్చార్జ్ అయిన కొప్పల హరినాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించి,మానవ మనుగడకు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ సంస్థ నందు ఇంటర్న్‌షిప్ చేస్తున్న ప్రణవ్,సంస్థ సిబ్బంది నిర్మల,సుభాషిని,ప్రభావతి, జయలక్ష్మి,స్వర్ణకుమారి,ఎం. నరసింహ,బాలల సంఘాల సభ్యులు,మున్సిపల్ శానిటరీ వర్కర్స్,సచివాలయం సిబ్బంది మరియు కమ్యూనిటీ పాల్గొనడం జరిగింది.

# మదనపల్లె తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన మాధవి

## - శుభాకాంక్షలు తెలిపిన రెవిన్యూ సిబ్బంది



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె తహశీల్దారుగా మాధవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పుంగనూరు డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న మాధవి పదోన్నతిపై మదనపల్లెకు బదిలీపై వచ్చారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లె రెవెన్యూ మండలం చాలా పెద్దదని,ఇక్కడ రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని వెల్లడించారు.

# వారాహి అమ్మవారి ఆలయానికి మైక్ సెట్ వితరణ

(ప్రజా సీమ) జూన్ 5,గుడివాడ: నియోజకవర్గ జనసేన నేత సందు పవన్ 25 వేల రూపాయల విలువైన మైక్ సెట్ సామాగ్రిని విరాళంగా అందించారు..గుడివాడ పట్టణ, పిన్నమనేని నగర్, నక్కల కలవ గట్టు నందు ఉన్న భద్రకాళి ప్రత్యంగిరా వారాహి అమ్మవారు ఆలయానికి గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సందు పవన్ 25 వేల రూపాయలు విలువ గల మైక్ సెట్ సామాగ్రి ఆలయ నిర్వాహకులకు అందించినారు.

ఈ సందర్భంగా. ఆలయ నిర్వాహకులు తొలిత జనసేన నేత సందు పవన్ కు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సందు పవన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా. వారాహి అమ్మవారి ఆలయానికి మైక్ సెట్ వితరణ అందించడం చాలా సంతోషంగా ఉందని. భగవంతుడు ఆశీస్సులతోనే దుర్మార్గపు పాలన పోయి. ప్రజా పాలన వచ్చిందని ప్రజలకు మంచి చేయడమే జనసేన పార్టీ లక్ష్యమని పవన్ అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ ఆలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పవన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు. పాలకొల్లు కిషోర్, శేషుబాబు, సాయి పట్టణ జనసేన నాయకులు.. కొల్లూరి కిరణ్, గాడి కిరణ్, బురిడీ శాంతి నాయుడు, శీతాల రామకృష్ణ, వాసా నవీన్, మోగసాల ఆదినారాయణ, వంగలపూడి రాము, కందికొండ దుర్గ, నిల్లా సాయి కృష్ణ, వీర వీర మహిళా నాయకురాలు. సీతాల సుభాషిని,కుంభం నాగమణి, జడిమేను కనకదుర్గ, జుజ్జవరపు ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులో ఘనంగా మార్వ్వారి కౌసల్య జన్మదిన వేడుకలు

## - వృద్ధులు,దివ్యాంగులకు అన్నవితరణ







మదనపల్లె (ప్రజా సీమ) : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో శుక్రవారం శ్రీ కృష్ణ గ్రూప్స్ అధినేత శశిధర్ రావు మాతృమూర్తి కౌసల్య జన్మదినం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కృష్ణ గ్రూప్స్ అధినేత శశిధర్ రావు తమ తల్లి కౌసల్య పేరు మీద ఎన్నో సంవత్సరాలుగా అనేక సేవ కార్యక్రమాలు జరిపిస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరంలాగానే ఈ ఏడాది సంస్థలోని దివ్యాంగులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించి తమ ఔదార్యాన్ని చాటారన్నారు. వెలుగు సంస్థకు ఆయన అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ ప్రేమ విందులో వెలుగు ప్రత్యేక పాఠశాలలోని చిన్నారులు,వృద్ధాశ్రమంలోని వృద్ధులు పాల్గొని కౌసల్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ గ్రూప్స్ అధినేత శశిధర్ రావు కోడలు హిమజ,వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీని సందర్శించిన ఎన్ఎస్‌డీసీ ప్రతినిధుల బృందం

## - నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి సహకరిస్తామని వెల్లడి





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీని శుక్రవారం జాతీయ నైపుణ్యాభివృధి సంస్థ (ఎన్ఎస్‌డీసీ) వైస్ ప్రెసిడెంట్ వరుణ్ బాత్రా (న్యూఢిల్లీ) మరియు ఎథ్నోటెక్ అకాడమీ ఛైర్మన్ డాక్టర్ కిరణ్ రాజన్న బెంగళూరు సందర్శించారు. ఇందులో భాగంగా మిట్స్ యూనివర్సిటీలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అందుబాటులో ఉన్న వివిధ శిక్షణా కేంద్రాలు,ఆధునిక ప్రయోగశాలలు, ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెంటర్లు,పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసినసాంకేతిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ వరుణ్ బాత్రా మాట్లాడుతూ ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కూడా విద్యార్థుల కెరీర్‌లో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఎన్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను మిట్స్ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి సహకరిస్తామని తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించే అవకాశాలు,స్కిల్ ఆధారిత కోర్సుల అమలు,పరిశ్రమ–విద్యా సంస్థల అనుసంధానం,ఉద్యోగ అవకాశాల పెంపు,ఇంటర్న్‌షిప్‌లు మరియు సర్టిఫికేషన్ కార్యక్రమాలపై విభాగాధిపతులతో చర్చించారు. అదేవిధంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.జి రవి కుమార్,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామనాథన్ లు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషిచేద్దాం

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు





మదనపల్లె (ప్రజా సీమ) : పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కూటమి పార్టీల నేతలు,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ భాష మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 15 వేల మొక్కలను నాటడం జరిగిందని,వాటిని పెంచే బాధ్యత మహిళలు,విద్యార్థులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి రెండు మొక్కలను పెంచి వాటిని సంరక్షించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నేడు చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా తాను మొక్కల నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. మొక్కలు నాటేందుకు విద్యార్థులు సామాజికవేత్తలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,పులి మహాలక్ష్మి,రాధమ్మ, రాటకొండ భారతి, భాగ్యలక్ష్మి,ఇక్బాల్,రామిశెట్టి కృష్ణ (కమలా మరి),బోనాసి జాన్ బాబు,గుత్తికొండ త్యాగరాజు,తమ్మిశెట్టి రామకృష్ణ,డి. రమేష్ రెడ్డి,మల్లికార్జున నాయుడు,మంగళ ప్రభాకర్, సిబియన్ రెడ్డి శేఖర్,కాశీ శ్రీరామ్,పసుపులేటి శ్రీనివాసులు,బాలమాలి శేఖర్,గౌస్,జెనిబి వేణు,శ్రీరామ నాగమణి,టైగర్ సురేందర్ రెడ్డి,శ్రీరాములు,కొప్పల హరినాథ్,మున్సిపల్ సిబ్బంది,సచివాలయ ఉద్యోగులు,పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల కట్టడికి పకడ్బందీ చర్యలు

## - ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి





మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి,సామాన్య ప్రజల ప్రాణాలను రక్షించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి శుక్రవారం మదనపల్లిలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో రవాణా ఆర్ అండ్ బి,జాతీయ రహదారుల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. రహదారి భద్రతపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్న ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో ప్రమాదాల నివారణకు వ్యవసాయ ట్రాక్టర్లకు తప్పనిసరిగా రేడియం రిఫ్లెక్టర్లు అమర్చాలని అధికారులను ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించేలా చూడటంతో పాటు,డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడే వారిపై,హైబీమ్ లైట్లతో ఎదురుగా వచ్చే వారి కళ్లు మిరుమిట్లు గొలిపేలా వ్యవహరించే వారిపై కొరడా ఝుళిపించాలని స్పష్టం చేశారు. అలాగే జాతీయ రహదారుల వెంబడి ఉన్న నివాస ప్రాంతాల వద్ద ప్రమాదాలు జరగకుండా తగినంత వీధిదీపాల సదుపాయం కల్పించాలని సూచించారు. ఆర్టీసీ బస్సులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా,ప్రయాణికులు ఎక్కేందుకు,దిగేందుకు నిర్దేశించిన బస్టాండ్లలో మాత్రమే ఆపాలని,రోడ్డు ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. రైతులు పొలాల కోసం పైప్‌లైన్ తవ్వకాల కారణంగా అనేక ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్నాయని,వాటికి వెంటనే తగిన మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు,ప్రమాదాలు లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. వాహనదారులను క్రమశిక్షణ పాటించేలా చూడటంతోపాటు,రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారిలో మార్పు కోసం విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సాంకేతికతను జోడిస్తూ ఆధునిక ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను (అడ్వాన్స్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం) పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు,యువతలో మార్పు తీసుకురావడానికి జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో హెల్మెట్ లేకపోతే ప్రవేశం లేదు (నో హెల్మెట్ – నో ఎంట్రీ) అనే నిబంధనను కఠినంగా అమలు చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రవాణా అధికారి డి. అశోక్ ప్రతాప్,అన్నమయ్య జిల్లా డీఆర్‌బీఈఓ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. అరవింద దేవి,జాతీయ రహదారుల డీఈఈలు పి. మధుసూదన (మదనపల్లె),సుజాత (చిత్తూరు),సి. నాగరాజ (రాయచోటి),మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు దినేశ్ చంద్ర,అజయ్ కుమార్,డీసీఆర్బీ సీఐ ఏ. ఆదినారాయణ రెడ్డి,డీటీఆర్బీ ఎస్ఐ డి. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ధాత్రి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అమూల్యమైనవి

## - సేవారత్న డాక్టర్ మురుగన్ ప్రశంసలు

## - ఘనంగా సన్మానించిన ధాత్రి ఫౌండేషన్ చైర్మన్ స్వాతి చక్రపాణి





మదనపల్లె (ప్రజా సీమ) : చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం,పలమనేరు మండలం, గంటావూర్ బీసీ కాలనీలో వెలసిన శ్రీశ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ సేవారత్న డాక్టర్ మురుగన్ శుక్రవారం మదనపల్లి ధాత్రి ఫౌండేషన్ చైర్మన్ స్వాతి చక్రపాణి ఆహ్వానం మేరకు వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ధాత్రి ఫౌండేషన్ చైర్మన్ స్వాతి చక్రపాణి స్వాగతం పలికారు. ఆనంద నిలయం వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి అవ్వతాతలు మురుగన్ ను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా దాత్రి ఫౌండేషన్ చైర్మన్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ సామాజిక సేవా మరియు భక్తి మార్గంలో పయనిస్తున్న సేవారత్న డాక్టర్ మురుగన్ ను కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఒక సేవా కార్యక్రమంలో కలిసినప్పుడు ఫౌండేషన్ ఒకసారి విజిట్ చేయమని కోరిన వెంటనే ఆయన రావడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. డాక్టర్ మురుగన్ మాట్లాడుతూ ధాత్రి ఫౌండేషన్ వారి ఆహ్వానం మేరకు ఇక్కడికి రావడం జరిగిందని, ఈ ఆనంద నిలయంలకు రావడం ఇక్కడున్న అవ్వ తాతలను చూస్తే నాకు మా అవ్వతాతలు గుర్తుకొచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. ఎంతోమంది వృద్ధులు తమ కుటుంబీకుల ప్రేమానురాగలు పొందలేక వీధిన పడుతున్నారని, అలాంటివారిని అక్కున చేర్చుకుని వారికి తన కుటుంబ సభ్యుల మాదిరిగా మూడు పూటలా ఆహారం అందించి వారి బాగోగులు చూస్తున్నటువంటి దాత్రి ఫౌండేషన్ చైర్మన్ స్వాతి చక్రపాణిని అభినందించారు. ఆనంద నిలయంలోని వృద్ధులకు, ఆమె చేస్తున్న సేవ ఎంత చెప్పినా తక్కువే,ఇటువంటి మంచి కార్యక్రమంలో నేను కూడా ఒక భాగం కావడం చాలా సంతోషంగా ఉందని అయన అన్నారు. భవిష్యత్తులో ధాత్రి ఫౌండేషన్ కు తనవంతు సైతం సహాయ,సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మురుగన్ అవ్వతాతలు ఆప్యాయంగా పలకరించారు.

# పర్యావరణ పరిరక్షణకు సైకిల్ తొక్కుదాం

## - ముక్కా రూపానందరెడ్డి





రైల్వే కోడూరు, జూన్ 5 (ప్రజాసీమ): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఎన్ చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్‌చార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రైల్వే కోడూరు పట్టణంలో ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిళ్లతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం మానవాళి మనుగడకే సవాలుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భూమిని, ప్రకృతిని మరియు భావితరాల భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపును ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, చిన్న చిన్న ప్రయాణాలకు మోటార్ వాహనాల స్థానంలో సైకిళ్లు లేదా ఈ–సైకిళ్లను వినియోగించాలని సూచించారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటుతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని కూడా గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. సైకిల్ వినియోగం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని, పచ్చని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీ ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించే దిశగా విజయవంతంగా సాగిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు,

# ఉత్సాహంగా సైకిల్ తొక్కిన స్టేట్ డైరెక్టర్ నాగూర్ వీరభద్రుడు



సిద్ధవటం( ప్రజా సీమ): ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా రాజంపేట నియోజవర్గం లోని సిద్ధవటం మండలం మాధవరం వన్ గ్రామ పంచాయతీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ తొక్కిన ఏపీ స్టేట్ నూర్ భాషా/ దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వల్ల మనిషికి ఆరోగ్యం గా ఉంటుంది దీనివల్ల పెట్రోలు డీజిల్ అన్నిటిని ఆదా చేయవచ్చు సమాజంలో పొల్యూషన్ కంట్రోల్ చేయవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు దశరథ నాయుడు నిత్యపూజ స్వామి దేవాలయం చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్ తెలుగుదేశం పార్టీ ఈ యూనిట్ బూతు ఇన్చార్జులు ఈ దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# హెయిర్ అండ్ బ్యూటీషియన్ పోటీలలో బెస్ట్ బ్యూటీషియన్ అవార్డు అందుకున్న రాధ





ప్రొద్దుటూరు( ప్రజా సీమ) : హైదరాబాద్ పట్టణంలోని మౌర్య ఫంక్షన్ హాల్లో సినీనటి ముమైత్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన మెగా బ్యూటీ ఫెస్టివల్ కార్యక్రమంలో సౌత్ ఇండియా వ్యాప్తంగా మహిళలు హెయిర్ అండ్ బ్యూటీషియన్ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో గెలిచిన అతి తక్కువ మంది విజేతలలో మొదటి విజేతగా నిలిచిన ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన హర్షిత బ్యూటీ పార్లర్ ప్రోప్రైటర్ అండ్ బ్యూటీషియన్ రాధ కు కార్యక్రమ ముఖ్య అతిథులు అయినటువంటి సినీనటి పాయల్ రాజ్ పుత్, గాయకుడు రోల్ రిడా, నటి నందిని, మాలతి శెట్టి చేతుల మీదుగా అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా హర్షిత బ్యూటీ పార్లర్ ప్రొప్రైటర్ అండ్ బ్యూటీషియన్ రాధ మాట్లాడుతూ బ్యూటిషియన్ పోటీలో విజేతగా నిలిచి,అవార్డు తీసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో హర్షిత బ్యూటీ పార్లర్ ద్వారా మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించే విధంగా ఈ బ్యూటిషన్ కోర్స్ నేర్పించి, సమాజంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నా వంతు సహకారం నేను చేస్తానని తెలిపారు.


# బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ..

## -చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు
## -వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన



రైల్వే కోడూరు (ప్రజాసీమ ): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం కారణంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్ర బాబు వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమాన్ని వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్న ఓరంపాడు నందు వైఎస్ఆర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. బాబు చెప్పాడంటే చేయడంతే అని నినదించారు బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను చూపిస్తూ, బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అన్నారు , ఈ సందర్భంగా గ్యారెంటీ బాండ్లను చింపి నిప్పు అంటించి నిరసన వ్యక్తం చేశారు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు టంగుటూరి కృష్ణారెడ్డి రాయలసీమ బూత్ కమిటీ జోన్ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి సుంకేసుల రఫీ మాజీ సర్పంచులు మల్లెం ఈశ్వరయ్య జరుగు నారాయణరెడ్డి, నూక జయపాల్ రెడ్డి, ఆళ్ల ఈశ్వరయ్య ఎంపీటీసీలు నరసింహులు మండల బూత్ కమిటీ అధ్యక్షులు జి వెంకటేష్ పామూరు దీపక్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్క వెంకటసుబ్బారెడ్డి వడ్డీ చంగల్ రెడ్డి పసుపులేటి సుబ్బరాయుడు నందలూరు వెంకటసుబ్బారెడ్డి మారే సుకుమార్ రెడ్డయ్య వెంకట సుబ్బారెడ్డి బిఆర్ ప్రేమ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 7నుంచి 11వ తేదీ వరకు



మచిలీపట్నం: ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలో భాగంగా ఇంటర్ ప్రాక్టకల్ పరీక్షలు జూన్ నెల 7నతేదీ నుండి 11వ తేదీ వరకూ జరుగుతాయని ఇంటర్మీడియట్ విద్య పరీక్షల కన్వీనర్ మరియు కృష్ణా జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి యస్ సరళకుమారి తెలియ జేసారు. సరళకుమారి మాట్లాడుతూ కృష్ణాజిల్లా వ్యాప్తంగా ప్రాక్టకల్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఏ మేనేజ్మెంట్ కి సంబంధించిన వారైనా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ బాధ్యత తీసుకుని విద్యార్థులకు తెలియజేయాలని ఆదేశిస్తూ, కృష్ణా జిల్లా మొత్తానికి “లేడియాంప్తుల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల - మచిలీపట్నం “ కేంద్రంగా ప్రాక్టకల్ పరీక్షలు జరుగుతాయని మీమీ విద్యార్థులకు టైంటేబుల్ ప్రకారం ఉదయం తొమ్మిది గంటలకు మరియు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రాక్టకల్ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలియజేయవలసిందిగా యస్ . సరళకుమారి సూచించారు.

# ప్రతి చెరువుకు కొత్త కళ

## -గంగపేరూరు చెరువు లో కంపచెట్ల తొలగింపు







ఒంటిమిట్ట,(ప్రజా సీమ) గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల పరిరక్షణ, చెరువుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో గంగపేరూరు చెరువులో కంపచెట్ల తొలగింపు పనులు శుక్రవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు ఆదేశానుసారము ప్రారంభమయ్యాయి. చెరువులో పెరిగిన కంపచెట్ల తొలగింపునకు సుమారు రూ. 5 లక్షల నిధులు మంజూరు కావడంతో జేసీబీల సహాయంతో పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాతమ్మ టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. చెరువులో కంపచెట్లు విస్తరించడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు రైతులు, పశుపోషకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న పనుల ద్వారా చెరువు సామర్థ్యం పెరిగి భవిష్యత్తులో వర్షపు నీటి నిల్వకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, నీటి వనరుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని, చెరువుల పునరుద్ధరణ ద్వారా వ్యవసాయ రంగానికి బలోపేతం కలుగుతుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

చెరువు శుభ్రపరిచే పనులు పూర్తయితే భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపేరూరు చెరువు చైర్మన్ కె. వెంకటరమణ, టీడీపీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లలిత్, గ్రామ సచివాలయ కార్యదర్శి సౌజన్య, సుబ్బయ్యబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

# పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ ) సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీఏసీ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




జగ్గయ్యపేట: జూన్ 5 (ప్రజా సీమ): అమరావతిలోని శాసనసభ భవనంలో శుక్రవారం నిర్వహించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ ) సమావేశంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు, పీఏసీ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (గనులు), రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖల పనితీరు, కాగ్ (సీఏజీ ) నివేదికలలో ప్రస్తావించిన అంశాలు, గతంలో పీఏసీ చేసిన సిఫార్సుల అమలు పురోగతిపై విస్తృతంగా చర్చించారు. గనులు మరియు భూగర్భశాఖ పనితీరుపై నిర్వహించిన పనితీరు ఆడిట్ నివేదికలో పేర్కొన్న అంశాలపై శాఖ అధికారులను కమిటీ సభ్యులు వివరణ కోరారు. ప్రభుత్వ ఆదాయ వనరుల పరిరక్షణ, ఖనిజ సంపద వినియోగంలో పారదర్శకత, ప్రజా ధన వినియోగంలో బాధ్యతాయుత వ్యవహారం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎండోమెంట్స్ శాఖకు సంబంధించిన ఆలయాల నిర్వహణ, దేవాదాయ భూముల పరిరక్షణ, ఆదాయ వనరుల నిర్వహణ, ఆడిట్ నివేదికల్లో గుర్తించిన లోపాల సవరణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఆలయ ఆస్తుల సంరక్షణతో పాటు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, ప్రజా ధన వినియోగంపై సమగ్ర పర్యవేక్షణ, ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెంపొందించడం, ఆడిట్ నివేదికల్లో ప్రస్తావించిన లోపాలను సకాలంలో సరిదిద్దడం ద్వారా పాలనలో మరింత పారదర్శకత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కమిటీ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో పీఏసీ కమిటీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు ఇతర కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మాజీ ప్రతిపక్ష నేత స్నేహశీలి అందరివాడు లింగం ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం





(ప్రజా సీమ)జూన్ 5(గుడివాడ):శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ సహకారంతో తెలుగుదేశం సీనియర్ నాయకులు,మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నేత స్నేహశీలి అందరివాడు లింగం ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటారనీ ఆయన నాయకత్వం, అంకితభావం మనందరికీ ఆదర్శప్రాయమన్నారు. భగవంతుడి ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్ల సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పార్టీకి, ప్రజలకు ఆయన సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎన్టీఆర్ స్టేడియం మాజీ జాయింట్ సెక్రెటరీ పర్వతనేని ఆనంద్, తెలుగుదేశం నాయకులు జబీన్, దేవాది నాగేశ్వరరావు, పట్టిపు చిన్నా, షేక్ కరీముల్లా, గుడివాడ టైలరింగ్ అధ్యక్షులు లంకపల్లి లాజరు, తెలుగుదేశం నాయకులు కోడూరు ప్రభువు, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటి పెంచాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

(ప్రజా సీమ)మచిలీపట్నం, జూన్ 5: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటడం తో పాటు వాటిని పెంచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ పెడన మండలం బల్లిపర్రులోని పీఎం శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గురుకులం మొత్తం కలియతిరిగి పరిశుభ్రత ఏర్పాట్లు ఎలా ఉన్నాయో గమనించారు. మరుగుదొడ్లను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం పై విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాను రాను వాయు కాలుష్యం ధ్వని కాలుష్యం ఎక్కువై పర్యావరణం దెబ్బతింటుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఇందులో భాగంగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించవలసిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, పెడన ఎంపీడీవో అరుణ, తహసీల్దారు వహీదా, గురుకులం ప్రిన్సిపాల్ రూతమ్మ. ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం




## ఇడ్లీ, దోశ,పూరీ అక్కర్లేదు..ఉదయం గుప్పెడు శెనగలతో ఆరోగ్యానికి తిరుగులేని బలం!

ప్రస్తుతం దాదాపు అందరిలో ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. ముఖ్యంగా కరోనా తర్వాత నుంచే ఆరోగ్యంపై అటెన్షన్ అందరిలో వచ్చిందనే చెప్పాలి. అయితే ఆరోగ్యకరమైన జీవితం కోసం ఆరోగ్యకరమైన ఫుడ్ తీసుకోవడం తప్పనిసరి. ఏది పడితే అది తిని ఇది కూడా ఆరోగ్యకరమైనదే అని చాలామంది అనుకుంటారు..అయితే అది భవిష్యత్తులో తీవ్ర అనారోగ్య పరిణామాలకు కారణమవుతుంది. సాధారణంగా మన తెలుగు ప్రజులు పొద్దున్నే ఇడ్లీ,దోశ, పూరీ,వడ,బోండా వంటివి ఎక్కువగా తింటుంటారు. అయితే వీటిన్నింటిన్ని వదిలి పొద్దున్నే గుప్పెడు నానబెట్టిన శెనగలు తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడు మేలు జరుగుతుంది. ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్, విటమిన్లు,మనరల్స్ పుష్కలంగా ఉండే శెనగలు మీ శరీరాన్ని శక్తివంతం చేయడమే కాకుండా అనేక వ్యాధుల నుండి కూడా కాపాడుతుంది. బలమైన జీర్ణవ్యవస్థ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో జీర్ణ సంబంధిత సమస్యలు చాలా కామన్ అయిపోయింది. అయితే నానబెట్టిన శెనగలు దీనికి చక్కటి పరిష్కారం చూపుతుంది. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఫైబర్ మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. పేగు కదలికలను సులభతరం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆహారం సక్రమంగా జీర్ణం కావడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి,ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణ మధుమేహం లేదా షుగర్ అనేది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందిని వేధిస్తున్న ఒక తీవ్రమైన సమస్య. నానబెట్టిన శనగపప్పు బ్లడ్ లో షుగర్ లెవల్స్ ని కంట్రోల్ చేయడంలో సహాయపడుతుంది. దీనిలో గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. తద్వారా చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఒక అద్భుతమైన ఆహారం. బరువు తగ్గడంలో సాయం నానబెట్టిన శనగలు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇందులో ప్రోటీన్లు, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. దీనివల్ల మీరు తరచుగా తినాలనే కోరికను నియంత్రించవచ్చు, అదనపు కేలరీలు తీసుకోకుండా ఉండవచ్చు. రోగనిరోధక శక్తి బలమైన రోగనిరోధక శక్తి మనల్ని అనేక వ్యాధుల నుండి కాపాడుతుంది. నానబెట్టిన శనగలలో ఐరన్, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన మినరల్స్, విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని రోగనిరోధక కణాలను బలోపేతం చేస్తాయి. తద్వారా శరీరం ఇన్ఫెక్షన్లు,వ్యాధులతో సమర్థవంతంగా పోరాడగలదు.

గుండె ఆరోగ్యం నానబెట్టిన శనగలు మీ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్ లో ఉండటం వల్ల గుండెపోటు, ఇతర గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది. చర్మం,జుట్టుకు మెరుపు ఆరోగ్యకరమైన చర్మం, మెరిసే జుట్టు కావాలని అందరూ కోరుకుంటారు. నానబెట్టిన శనగపప్పులో ఉండే ప్రోటీన్లు, యాంటీఆక్సిడెంట్లు మీ చర్మాన్ని కాంతివంతంగా చేస్తాయి. అంతేకాకుండా ఇది జుట్టు మూలాలను బలోపేతం చేసి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. నానబెట్టిన శనగపప్పును ఎలా తీసుకోవాలి? రాత్రిపూట ఒక కప్పు శనగపప్పును శుభ్రమైన నీటిలో నానబెట్టండి. ఉదయం లేచిన తర్వాత వాటిని బాగా కడిగి ఖాళీ కడుపుతో తినండి. మీ రుచికి అనుగుణంగా కొద్దిగా ఉప్పు, అల్లం ముక్కలు లేదా కావాలనుకుంటే తేనెను కూడా కలుపుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## వేల డాలర్లు పెట్టి కోట్ల మంది కొనే దుబాయ్ ఫేమస్ 'కునాఫా చాక్లెట్'.. ఈ ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి




# తెలుగు వంటలు

చాక్లెట్ అంటే ఇష్టపడనివాళ్లు ఎవరుంటారు చెప్పండి. అందులోనూ ఫారిన్ చాక్లెట్స్ అంటే ఎగబడి తింటుంటారు కొందరు. అయితే దుబాయ్ ఫేమస్ అయిన కునాఫా చాక్లెట్ ని మీరెప్పుడైనా తిన్నారా? ఓ సారి తప్పక టేస్ట్ చేయాల్సిన చాక్లెట్ ఇది. చాలా చాలా టేస్టీగా ఉంటుంది. దుబాయ్ లోనే కాకుండా చాలా మిడిల్ ఈస్ట్ దేశాల్లో కూడా ఈ చాక్లెట్ ఫేమస్. వేల డాలర్లు పెట్టి ఈ చాక్లెట్ ను కొంటారు. ఈ ఖరీదైన చాక్లెట్ ను మీ ఇంట్లోనే మీరు సులభంగా తయారుచేసుకోవచ్చు. అదెలాగో ఇక్కడ చూడండి.

కునాఫా చాక్లెట్ తయారీకి కావాల్సిన పదార్థాలు -ఆయిల్ బేస్ట్ గ్రీన్ కలర్ -ఆయిల్ బేస్ట్ ఎల్లో కలర్ -వైట్ చాక్లెట్ -చాక్లెట్ మౌల్డ్స్ -పిస్తా -నువ్వులు -ఆయిల్ -పాలు -చక్కెర -ఉప్పు -డార్క్ చాక్లెట్ కాంపౌండ్ -వైట్ చాక్లెట్ కాంపౌండ్ -వెన్నిలా ఎసెన్స్ -కునాఫా స్పెషల్ సేమియా.

కునాఫా చాక్లెట్ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద ఓ గిన్నెలో పెట్టి అందులో కొన్ని నీళ్లు పోయాలి. ఈ గిన్నె మీదనే ఓ బౌల్ పెట్టి అందులో 2-3 టేబుల్ స్పూన్ల సన్నగా తరగుక్కున్న వైట్ చాక్లెట్ వేసి కరిగించాలి. -కరిగించిన వైట్ చాక్లెట్ మిశ్రమాన్ని రెండు గిన్నెల్లోకి సగం సగంగా తీసుకోండి. ఒక గిన్నెలోని చాక్లెట్ మిశ్రమంలో ఆయిల్ బేస్ట్ గ్రీన్ కలర్..ఇంకో గిన్నెలో ఆయిల్ బేస్డ్ పసుపు కలర్ వేసుకొని కలపాలి. -తర్వాత చాక్లెట్ మౌల్డ్స్ తీసుకొని అందులో కలిపి ఉంచిన ఈ పసుపు, గ్రీన్ కలర్ మిశ్రమాన్ని చల్లినట్లుగా వేసి 10 నిమిషాలు ఫ్రిడ్జ్ లో పెట్టయాలి.

-ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 50 గ్రాముల పిస్తా వేసి తక్కువమంట మీద లైట్ గా దోరగా వేయించి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న పాన్ లోనే నీళ్లు వేడి చేసి ఇందులో వేయించిన పిస్తా వేసి 2-3 నిమిషాలు ఉడికించుకోవాలి. తర్వాత ఈ పిస్తాని ఈ నీళ్లలో వేసి కొంచెం బాయిల్ అయ్యాక స్టవ్ మీదనుంచి దించేయాలి.

-ఇప్పుడు పిస్తాని చల్లటి నీళ్లలో వేసి పిస్తా పైన ఉండే తొక్కను తీసేయాలి.

-తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ నువ్వులు వేసి దోరగా చిటపటలాడేదాకా వేయించిన తర్వాత దీనిని మిక్సీ గిన్నెలో వేసి,ఇందులోనే చిటికెడు ఉప్పు, 2 టేబుల్ స్పూన్ల చక్కెర వేసి మెత్తగా ఫైన్ గా గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత ఇందులోనే తొక్క తీసేసి పక్కన ఉంచిన పిస్తా, కొద్దిగా ఆయిల్ వేసి, 2 టేబుల్ స్పూన్ల కాచి చల్లార్చిన పాలు, 1 టేబుల్ స్పూన్ వెన్నిలా ఎసెన్స్ వేసి వీలైనంత మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ నెయ్యి, 50 గ్రాముల కునాఫా స్పెషల్ సేమియాని క్రష్ చేసి వెయ్యాలి. చిన్న మంట మీద గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేదాకా వేయించి పక్కనపెట్టి చల్లారనివ్వాలి. -తర్వాత ఓ బౌల్ గ్రైండ్ చేసిన పిస్తా మిశ్రమాన్ని,వేయించిన సేమియాని వేసి బాగా కలపాలి. -తర్వాత స్టవ్ మీద ఓ గిన్నెలో వాటర్ పోసి ఈ గిన్నె మీద మరో బౌల్ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల తరగిన డార్క్ చాక్లెట్ కాంపౌండ్, 2 టేబుల్ స్పూన్ల వైట్ చాక్లెట్ కాంపౌండ్ వేసి కరిగించాలి. తర్వాత దీనిని ముందుగా ఫ్రిడ్జ్ లో ఉంచిన చాక్లెట్ మౌల్డ్స్ లో గ్యాప్స్ లేకుండా ఓ లేయర్ గా పర్చుకోవాలి. -తర్వాత ఈ చాక్లెట్ మౌల్డ్స్ ని ఫ్రిడ్జ్ లో 10 నిమిషాలు పెట్టాలి. -తర్వాత దానిని బయటకు తీసి అందులో కలిపి ఉంచిన పిస్తా,సేమియా పేస్ట్ ని వేసి,దీని చుట్టూ.. పైన కరిగించిన చాక్లెట్ మిశ్రమాన్ని వేసుకోవాలి. చాక్లెట్ మిశ్రమంతో చాక్లెట్ మౌల్డ్ ని కవర్ చేయాలి. దీనిని అరగంట సేపు ఫ్రిడ్జ్ లో పెట్టుకోవాలి. తర్వాత బయటకు తీసి చాక్లెట్ మౌల్డ్ లో నుంచి నెమ్మదిగా చాక్లెట్ ను బయటకు తీయాలి. అంతే దుబాయ్ ఫేమస్ కునాఫా చాక్లెట్ రెడీ.

## పచ్చి కొబ్బరితో కారం పొడి..ఇలా చేశారంటే అన్నం,టిఫిన్స్ లోకి అదరహో అంతే




పచ్చి కొబ్బరి కారం దక్షిణ భారతదేశంలో చాలా పాపులర్. ఈ కారం అన్నం, ఇడ్లీ, దోశ, ఇతర టిఫిన్స్ లో సైడ్ డిష్ లేదా చట్నీగా ఉపయోగించబడుతుంది. దీని తయారీ కూడా చాలా ఈజీ ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. ఇందులో ఉపయోగించే ప్రతి పదార్థం దాని సొంత ప్రత్యేకమైన పోషక విలువలను కలిగి ఉంటుంది. దీని రుచి ప్రత్యేకంగా అద్భుతంగా ఉంటుంది. మీ ఇంట్లోనే ఈజీగా పచ్చి కొబ్బరితో కారం పొడి ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

పచ్చి కొబ్బరి కారం తయారీకి కావలసిన పదార్థాలు -జీలకర్ర - 1/2 టీ స్పూన్ -మినపప్పు - 1 టేబుల్ స్పూన్ -వెల్లుల్లి రెబ్బలు - 4-5 -కరివేపాకు - 1 రెబ్బ -ఎండు మిరపకాయలు - 8-10 - పచ్చి కొబ్బరి తురుము - 1 కప్పు -శనగపప్పు - 2 టేబుల్ స్పూన్లు -ధనియాలు - 1 టీ స్పూన్ -చింతపండు - చిన్న ముక్క -ఉప్పు - రుచికి తగినంత -నూనె - 2 టేబుల్ స్పూన్లు.

కొబ్బరి కారం తయారీ విధానం - ముందుగా స్టవ్ మీద ఒక బాండీ పెట్టి అందులో ఆయిల్ పోసి వేడి చెయ్యాలి. నూనె వేడెక్కిన తర్వాత శనగపప్పు, మినపప్పు వేసి అవి గోధుమ రంగు వచ్చే వరకు వేయించాలి. తర్వాత ధనియాలు,జీలకర్ర వేసి కొద్దిగా వేయించాలి. -ఇప్పుడు అందులో ఎండు మిరపకాయలు వేసి అవి కొద్దిగా కారం వాసన వచ్చే వరకు వేయించాలి. మీరు మీ రుచికి తగినట్లుగా ఎండు మిరపకాయల సంఖ్యను పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. -తర్వాత అందులో వెల్లుల్లి రెబ్బలు,కరివేపాకు వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. వెల్లుల్లి కొద్దిగా వేగాక మంచి సువాసన వస్తుంది. -చివరగా పచ్చి కొబ్బరి తురుము వేసి అది వేడి అయ్యే వరకు వేయించాలి. ఎక్కువ వేయిస్తే కొబ్బరిలోని తేమ తగ్గి కారం పొడిలా తయారవుతుంది. కాబట్టి కొద్దిగా వేడి చేస్తే సరిపోతుంది.

-స్టవ్ ఆఫ్ చేసి ఈ మిశ్రమాన్ని పూర్తిగా చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమాన్ని మిక్సీ గిన్నెలో వేయాలి. ఇందులోనే చింతపండు, రుచికి తగినంత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు కూడా కలుపుకోవచ్చు కానీ సాధారణంగా పచ్చి కొబ్బరిలో ఉండే తేమ సరిపోతుంది. -గ్రైండ్ చేసిన కారాన్ని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఈ కారాన్ని నిల్వ చేసుకోవడానికి ఒక గాలి చొరబడని డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో ఉంచితే కొన్ని రోజుల వరకు ఫ్రెష్ గా ఉంటుంది.

## మామిడికాయ మునక్కాడ సాంబార్..



మామడికాయ మునక్కాడ సాంబార్ తయారీకి కావలసిన పదార్థాలు -మునక్కాయలు - 2 -ఉల్లిపాయ - 1 -మామిడికాయ - 1 -నూనె -తగినంత -ఉప్పు - తగినంత -కొత్తిమీర - కొద్దిగా -కంది పప్పు - 1 కప్పు -టమాటో - 1 -పచ్చిమిర్చి - 2-3 - కరివేపాకు - 2 రెమ్మలు -ఆవాలు - 1 టీస్పూన్ -మెంతులు - 1/4 టీస్పూన్ -జీలకర్ర - 1/2 టీస్పూన్ -ఎండు మిర్చి - 2 -ఇంగువ - చిటికెడు -పసుపు - 1/2 టీస్పూన్ -సాంబార్ పొడి - 2 టేబుల్ స్పూన్లు తయారీ విధానం -ముందుగా కంది పప్పును శుభ్రంగా కడిగి తగినంత నీరు పోసి కుక్కర్‌లో లేదా గిన్నెలో మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు మెత్తగా ఉడికిన తర్వాత పప్పు గుత్తితో బాగా మెదుపుకోవాలి. -ఇప్పుడు మామిడికాయను చెక్కు తీసి మీడియం ముక్కలుగా కట్ చేసుకోండి. మునక్కాయలను కూడా శుభ్రంగా కడిగి సుమారు 2 అంగుళాల పొడవు ముక్కలుగా కట్ చేసుకోండి. ఉల్లిపాయను చిన్నగా తరుగుకోండి. టమాటోను కూడా చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. పచ్చిమిర్చిని మధ్యకు చీలికలుగా చేసుకోండి. -తర్వాత ఒక పెద్ద గిన్నె లేదా పాన్ లో ఆయిల్ వేడి చేయండి. నూనె వేడెక్కిన తర్వాత ఆవాలు వేసి చిటపటలాడనివ్వండి. తర్వాత మెంతులు, జీలకర్ర వేసి కొద్దిగా వేయించండి. ఎండు మిర్చి,ఇంగువ కూడా వేసి ఒక నిమిషం వేయించండి. -ఇప్పుడు తరిగిన ఉల్లిపాయ ముక్కలు వేసి లేత గోధుమ రంగు వచ్చే వరకు వేయించండి. ఉల్లిపాయలు వేగిన తర్వాత తరిగిన టమాటో ముక్కలు, చీలికలుగా చేసుకున్న పచ్చిమిర్చి వేసి టమాటోలు మెత్తగా అయ్యే వరకు ఉడికించండి. టమాటోలు త్వరగా ఉడకడానికి కొద్దిగా ఉప్పు వేసుకోవచ్చు. -టమాటోలు మెత్తగా ఉడికిన తర్వాత కట్ చేసుకున్న మునక్కాయ ముక్కలు, కరివేపాకు వేసి ఒక నిమిషం పాటు వేయించండి. తర్వాత పసుపు పొడి, సాంబార్ పొడి వేసి బాగా కలపండి. మసాలాలు కూరగాయలకు బాగా పట్టేలా కొద్దిసేపు వేయించండి. -ఇప్పుడు మెదిపి పెట్టుకున్న కంది పప్పును ఈ మిశ్రమంలో వేసి బాగా కలపండి. అవసరమైనంత నీరు పోసి సాంబార్ చిక్కదనాన్ని సర్దుబాటు చేసుకోండి. మరీ పల్చగా లేదా మరీ చిక్కగా కాకుండా చూసుకోండి. -సాంబార్ కొద్దిగా ఉడుకుతున్నప్పుడు కట్ చేసుకున్న మామిడికాయ ముక్కలు వేయండి.

# సినిమా న్యూస్




## మూడేళ్ల తర్వాత మెగా మేనల్లుడు.. పక్కా ప్లాన్ తోనే..




మెగా కుటుంబం నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన వైష్ణవ్ తేజ్ తొలి సినిమాతోనే సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఉప్పెన మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన ఆయన, మొదటి ప్రయత్నంలోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించి క్రేజీ రికార్డును సొంతం చేసుకున్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు ఆశించిన రిజల్ట్స్ ఇవ్వకపోవడంతో ఆయన కెరీర్ ఒక్కసారిగా కాస్త స్లో అయిందని చెప్పాలి. ఉప్పెన తర్వాత వైష్ణవ్ తేజ్ నటించిన కొండ పొలం, రంగ రంగ వైభవంగా, ఆదికేశవ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్న స్థాయిలో ఆకట్టుకోలేదు. ముఖ్యంగా 2023 నవంబర్ లో విడుదలైన ఆదికేశవ తర్వాత నుంచి ఇప్పటి వరకు కొత్త సినిమా ప్రకటించకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. దాదాపు రెండున్నరేళ్లుగా ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి ఎలాంటి అఫీషియల్ అనౌన్స్మెంట్ కూడా రాలేదు. సాధారణంగా హీరోల విషయంలో కొత్త కథలు వింటున్నారనే వార్తలు, దర్శకులతో చర్చలు జరుగుతున్నాయనే రూమర్లు వినిపిస్తుంటాయి. కానీ వైష్ణవ్ తేజ్ విషయంలో అలాంటి ఊహాగానాలు కూడా పెద్దగా కనిపించలేదు. దీంతో ఆయన సినిమాలకు దూరమవుతున్నారా అనే చర్చ కూడా సాగింది. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, లాంగ్ బ్రేక్ వెనుక పక్కా ప్లాన్ ఉందని తెలుస్తోంది. అయితే గత మూడు సంవత్సరాలుగా వందకు పైగా కథలు విన్న వైష్ణవ్ తేజ్.. వాటిని రిజెక్ట్ చేసినట్లు ఇప్పటికే టాక్ వినిపించింది. పలువురు ప్రముఖ నిర్మాతలు, దర్శకులు ఆయనను సంప్రదించినప్పటికీ కథల విషయంలో ఆయన రాజీ పడలేదని సమాచారం. కెరీర్ లో వరుస పరాజయాలు ఎదురైన తర్వాత నెక్స్ట్ మూవీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వైష్ణవ్ తేజ్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందుకే స్టోరీ, రోల్, డైరెక్టర్ వంటి విషయాలపై ఎక్కువ సమయం తీసుకుని నిర్ణయం తీసుకున్నారని వినికిడి ఇప్పుడైతే ఆయన కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గా హంట్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన కథ వైష్ణవ్ తేజ్ ను ఆకట్టుకున్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాజెక్టుకు ఆయన ఓకే చెప్పినట్లు టాక్ నడుస్తోంది. ఆ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై అనిల్ సుంకర నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చేఅవకాశంఉందని,ఆతర్వాత షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం.

## పెద్ది తరువాత.. మళ్లీ అదే సమస్యనా?



తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం మరోసారి థియేటర్ల పరిస్థితిపై చర్చ మొదలైంది. భారీ బడ్జెట్ సినిమాలు, పాన్ ఇండియా ప్రాజెక్టుల పేరుతో స్టార్ హీరోల చిత్రాలు విడుదలకు ఎక్కువ సమయం తీసుకుంటుండటం వల్ల థియేటర్లకు సరిపడా కంటెంట్ అందడం లేదని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పెద్ద హీరోల సినిమాల మధ్య గ్యాప్ పెరుగుతుండటం పెద్ద ఎత్తున ప్రభావం చూపుతోందని టాక్ వినిపిస్తోంది. ఇటీవల విడుదలైన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పెద్ది చిత్రం తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లకు మళ్లీ సందడి తీసుకొచ్చింది. చాలా రోజుల తర్వాత భారీ స్థాయిలో ప్రేక్షకులు థియేటర్లకు రావడం, అనేక సెంటర్స్ లో సందడి కనిపించడం టాలీవుడ్ ఇండస్ట్రీకి ఊరటనిచ్చే అంశంగా మారింది. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే మరో పెద్ద చిత్రం విడుదలకు సిద్ధంగా లేకపోవడం కూడా చర్చకు దారితీస్తోంది. గతంలో స్టార్ హీరోలు తక్కువ వ్యవధిలోనే సినిమాలు పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు వచ్చేవారు. ఏడాదికి ఒకటి కంటే ఎక్కువ చిత్రాలు విడుదల చేయడం సాధారణంగా కనిపించేది. దీంతో థియేటర్లకు నాన్ స్టాప్ గా ప్రేక్షకుల రాక కొనసాగేది. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఒక సినిమా కోసం రెండేళ్ల, మూడేళ్ల వరకు సమయం తీసుకునే పరిస్థితి ఏర్పడింది. భారీ నిర్మాణ వ్యయం, పాన్ ఇండియా మార్కెట్ వంటి కారణాలతో మూవీ ప్రొడక్షన్ టైమ్ పెరిగింది. అయితే ఆ మార్పు థియేటర్లపై ఒత్తిడి పెంచుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పెద్ద సినిమాలు విడుదలయ్యే సమయంలో మాత్రమే ప్రేక్షకుల రద్దీ కనిపిస్తుండగా, మిగతా రోజుల్లో అనేక థియేటర్లు ప్రేక్షకుల కొరతను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా చిన్న పట్టణాల్లో ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. సినిమా పరిశ్రమలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, థియేటర్ యజమానులు వంటి అనేక వ్యవస్థలు ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయి. థియేటర్లకు క్రమం తప్పకుండా ప్రేక్షకులు రావాలంటే నాన్ స్టాప్ గా సినిమాలు విడుదల కావాల్సిందే. అందులోనూ స్టార్ హీరోల చిత్రాలు మార్కెట్ కు మెయిన్ స్ట్రెంత్ గా నిలుస్తాయి. అలాంటి చిత్రాలు ఎక్కువ గ్యాప్ తో వస్తే మొత్తం వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని చెప్పాలి.. పాన్ ఇండియా మార్కెట్ ను టార్గెట్ గా పెట్టుకోవడం తప్పు కాదని, అయితే దాని పేరుతో మరీ గ్యాప్ ఎక్కువ కాకూడదనే వాదన కూడా వినిపిస్తోంది. మంచి కథతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా రూపొందించి, దాన్ని ఇతర భాషల్లో డబ్ చేసి విడుదల చేసినా పాన్ ఇండియా రేంజ్ లో ఆదరణ పొందే అవకాశం ఉందని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఓటీటీల నుంచి పోటీ ఉన్న సమయంలో థియేటర్లను నిలబెట్టుకోవాలంటే కంటెంట్ ఫ్లో ఆగకూడదని సూచిస్తున్నారు. ముఖ్యంగా స్టార్ హీరోలు వేగంగా సినిమాలు పూర్తి చేసి తరచూ ప్రేక్షకుల ముందుకు వస్తే థియేటర్లకు ఊపు వస్తుందని భావిస్తున్నారు. లేకపోతే ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక సింగిల్ స్క్రీన్ థియేటర్లు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.


## అల్లు అర్జున్ ప్లీజ్ ఆమెకు దూరంగా ఉండు.. నెట్టింట ట్రోల్స్ వైరల్!



ఎన్టీఆర్ అయిపోయాడు.. చరణ్ పని అయిపోయింది.. ఇక అల్లు అర్జున్ ఉన్నాడు. అల్లూ ప్లీజ్ ఆమెకు దూరంగా ఉండు! అంటూ బతిమాలుతున్నారు నెటిజనులు. అసలింతకీ ఏమైంది? అంటే.... టాలీవుడ్‌లో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ క్యారెక్టరైజేషన్, గ్లామర్ ప్రదర్శనపై సోషల్ మీడియాలో సరికొత్త చర్చ హీటెక్కించేస్తోంది. ఎన్టీఆర్ సరసన నటించిన తర్వాత.. రామ్ చరణ్‌తో చేసిన పెద్ది చిత్రం కూడా విడుదలవ్వడంతో నెటిజన్లు జాన్వీ తదుపరి సినిమాలపై దృష్టి పెట్టారు. --ఎన్టీఆర్ అయిపోయాడు.. చరణ్ అయిపోయాడు.. ఇక ఆమె నెక్స్ట్ టార్గెట్ అల్లు అర్జున్-- అంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అల్లు అర్జున్, ప్రభాస్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలు కనీసం ఇకనైనా జాన్వీ కపూర్‌కు దూరంగా ఉండాలంటూ నెట్టింట విపరీతంగా ట్రోల్స్ తో విరుచుకుపడుతున్నాయి. ఈ విధమైన ఆందోళనకు ట్రోల్స్‌కు ప్రధాన కారణం జాన్వీ కపూర్ మితిమీరిన ఎక్స్ పోజింగ్ అని అంటున్నారు. దర్శకులు తన పాత్రలను మరీ టూమచ్ గ్లామరస్ గా మలుస్తున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. చరణ్ స్పోర్ట్స్ డ్రామా చిత్రం -పెద్ది-లో జాన్వీ కపూర్ పాత్ర తీవ్రమైన వివాదాల్లో చిక్కుకుంది. ఈ సినిమాలో జాన్వీ పోషించిన -అచ్చియమ్మ- పాత్రను మితిమీరిన రీతిలో సెలిక్స్యువలైజ్ చేశారని.. కేవలం ఒక వస్తువులా చూపించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రామ్ చరణ్ నటన, కథలోని ఎమోషన్స్ బాగున్నా..నాయిక పాత్రను కేవలం మగాళ్లలో హీట్ పెంచేలా తనను తగ్గించి చూపించడంపై చాలా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎక్స్, రెడ్డిట్ వంటి సామాజిక మాధ్యమాలలో ఈ చిత్రం ఎడిటింగ్, సినిమాటోగ్రఫీపై వీక్షకులు మండిపడుతున్నారు. కథలో భాగంగా హీరో హీరోయిన్ ముఖాన్ని లేదా కళ్ల అందాన్ని వర్ణిస్తున్న సమయంలో కెమెరా మాత్రం దానికి ఏమాత్రం సంబంధం లేకుండా ఒక్కసారిగా జాన్వీ నడుము, నాభి, ఎద అందాలను ఎక్స్‌ట్రీమ్ క్లోజప్స్ లో చూపించడంపై ఆడియన్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కమర్షియల్ హంగుల పేరిట క్యారెక్టర్ ఎమోషన్‌ను పక్కనబెట్టి.. ఇలా కెమెరా యాంగిల్స్ తో హీరోయిన్‌ను వస్తువులా మార్చడం పెద్ద తప్పిదమని నెటిజన్లు భావిస్తున్నారు. ఒక ప్రతిష్టాత్మకమైన స్పోర్ట్స్ డ్రామా చిత్రంలో మహిళా పాత్రల ప్రాధాన్యతను తగ్గించి.. కేవలం ఓవర్ ఎక్స్‌పోజింగ్, గ్లామర్ ప్రదర్శనకే పరిమితం చేసే ఇలాంటి ధోరణులు, టాలీవుడ్ మేకింగ్ పై చర్చకు దారితీస్తున్నాయి. రామ్ చరణ్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలవాల్సిన ప్రాజెక్ట్.. నాయిక పాత్ర చిత్రణలోని ఈ లోపాల కారణంగా నెగెటివ్ పబ్లిసిటీని ఎదుర్కొంటోంది. అందుకే భవిష్యత్తులో అల్లు అర్జున్ వంటి టాప్ స్టార్లు జాన్వీతో సినిమాలు చేసేటప్పుడు కేవలం గ్లామర్ వస్తువుగా కాకుండా బలమైన పాత్రలు ఉండేలా చూసుకోవాలని.. లేదా ఆమెకు దూరంగా ఉండటమే మంచిదని నెటిజన్లు హెచ్చరిస్తున్నారు.

## ముంబై రియల్ ఎస్టేట్‌లో ఖిలాడీ అస్సెట్!

చిత్ర పరిశ్రమలో అగ్ర తారలు సంపాదన సినిమాలతోనే ఆగడం లేదు. రకరకాల వ్యాపారాలు -రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడుల ద్వారా సంపదను అంత కంతకు పెంచుకుంటున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ ఈ ఆర్థిక వ్యూహాన్ని చక్కగా అమలు చేయడంలో ముందున్నారు. తాజాగా ఆయన ముంబైలోని ఓ ప్రముఖ నివాస ప్రాంతంలో రెండు ఫ్లాట్లను భారీ ధరకు విక్రయించడం ద్వారా రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారారు. ముంబైలోని బోరివలి (ఈస్ట్) పరిధిలో గల ప్రతిష్టాత్మక అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులో అక్షయ్ కుమార్‌కు ఉన్న రెండు ఫ్లాట్లు ఇటీవల 7.1 కోట్ల ధరకు విక్రయించారు. ఆస్తి రిజిస్ట్రేషన్ల రికార్డుల ప్రకారం జూన్ 2026 మొదటి వారంలో ఈ లావాదేవీ ప్రక్రియ పూర్తయింది. ఈ రెండు నివాస ప్రాపర్టీలను ఒకే కొనుగోలుదారు సొంతం చేసుకోవడం విశేషం. ఈ అమ్మకం ద్వారా ముంబై సబర్బన్ ప్రాంతాలలో లగ్జరీ -సెమీ-లగ్జరీ గృహా లకు ఉన్న డిమాం డ్ మరోసారి స్పష్టమైంది. విక్ర యించిన ఆస్తుల వివరాల్లోకి వెళితే దాదాపు 1101 చదరపు అడుగుల కార్పెట్



ఏరియా కలిగిన ఒక పెద్ద అపార్ట్‌మెంట్ 5.75 కోట్లకు అమ్ముడుపోగా ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ రూపంలో భారీ మొత్తమే చెల్లించారు. అలాగే అదే అంతస్తులో ఉన్న 252 చదరపు అడుగుల మరొక చిన్న స్టూడియో ఫ్లాట్ 1.35 కోట్లకు అమ్ముడైంది. గతంలో 2017 నాటి కొనుగోలు ధరలతో పోల్చి చూస్తే ప్రస్తుత మార్కెట్ విలువల ప్రకారం ఈ ఆస్తులపై రెట్టింపు రాబడి లాభాలు ఆర్జించారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma